


SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
సోమవారం, 27 నవంబర్ 2023




# అణగారిన, వెనకబడిన వర్గాలకు అధికారం వచ్చిననాడే నిజమైన స్వాతంత్ర్యం



* బీసీలను ముఖ్యమంత్రి చేస్తామని చెప్పడం బీజేపీ గొప్పదనం
* సామాజిక మార్పు కోసం 2009 నుంచి ప్రయత్నిస్తున్నాం
* ఏపీ బీసీ కులాలను తెలంగాణలో తొలగించారు... ఈ సమస్యను విన్నవించినా స్పందన లేదు
* బీజేపీ–జనసేన ప్రభుత్వంలో ఈ సమస్యను పరిష్కరిస్తాం
* ప్రపంచం మొత్తం భారత దేశ శక్తిసామర్థ్యాలు రెపరెపలాడుతున్నాయి
* తెలంగాణలోనూ సమగ్ర అభివృద్ధి కావాలి
* తెలంగాణ యువతకు అండగా నిలబడతానని శ్రీ గద్దరన్నకు మాటిచ్చా
* ఏ సమస్య వచ్చినా అండగా నిలబడి పోరాడతాను
* కూకట్ పల్లి ఎన్నికల ప్రచార సభలో జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్

శతఘ్ని న్యూస్: 'సమాజంలోని అన్ని వర్గాలకీ అధికారం అందాలనే బలమైన లక్ష్యంతో 2009 నుంచి పోరాటం చేస్తున్నాం. ఇప్పుడు బీజేపీ కూడా అదే ఆశయంతో తెలంగాణలో అత్యధికంగా ఉన్న బీసీ వర్గాల నుంచి ముఖ్యమంత్రిని చేస్తానని చెప్పడం ఎంతో ఆనందం కలిగించింద'ని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు అన్నారు. తెలంగాణ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం కూకట్ పల్లి నియోజకవర్గంలో జరిగిన జనసేన – బీజేపీ సంయుక్త ప్రచార సభలో శ్రీ పవన్ కళ్యాణ్ గారు పాల్గొని ప్రసంగించారు. బీజేపీ జాతీయ అధ్యక్షులు శ్రీ జె.పి.నడ్డా గారు, జనసేన పార్టీ పీఏసీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు సభలో పాల్గొన్నారు. కూకట్ పల్లి అసెంబ్లీ స్థానం నుంచి జనసేన అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "శ్రీ నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో భారతదేశం దశాబ్ద కాలంలోనే 5వ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. తెలంగాణలోనూ భారత్ సాధిస్తున్న అభివృద్ధి జాడలు చూడాలి. ఇది కచ్చితంగా తెలంగాణకు అవసరం. ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారి నాయకత్వంలోనే ఇది సాధ్యం. జనసేన పార్టీ శ్రీరామచంద్రమూర్తిని గౌరవిస్తుంది. సకల మతాలను అంతే గౌరవంగా చూస్తుంది. సోషలిస్టు విలువలతోపాటు సమసమాజ స్థాపన ఆలోచనలు జనసేనకు ఉంటాయి. ఇలాంటి భావాలు బీజేపీలోనే కనిపిస్తాయి. భారతదేశం భద్రంగా ఉండాలని బీజేపీ భావిస్తుంది. శ్రీ నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో భారత దేశం ప్రపంచంలోనే అత్యున్నత దశకు పయనిస్తోంది. జీ 20 వంటి ప్రతిష్టాత్మక సదస్సులకు భారత్ నాయకత్వం వహించడం ప్రపంచంలోని సంపన్న దేశాలకు చెందిన అధినేతలు భారత్ కు రావడం గర్వంగా అనిపించింది. ఖచ్చితంగా తెలంగాణలో కూడా ఇలాంటి సమగ్ర అభివృద్ధి కనిపించాలని బలంగా కోరుకుంటున్నాను.





### * కూకట్ పల్లి గెలుపు... ఏపీలో 25 పార్లమెంట్ సీట్లపై ప్రభావం

ప్రజా యుద్ధనౌక, నా అన్న శ్రీ గద్దర్ గారు బతికి ఉన్నప్పుడు ఆయనకు ఓ మాటిచ్చాను. దశాబ్దాలపాటు గొంగడి కప్పుకుని కాలికి గజ్జెలు కట్టుకుని తెలంగాణ సాధన కోసం ఆడిపాడిన శ్రీ గద్దర్ తెలంగాణ కోసం, తెలంగాణ వెనుకబాటుతనం పోవాలని చివరి వరకు అనుకున్నారు. నేను ఒక సమయంలో గాయపడ్డ పాట అన్నప్పుడు ఎందుకు అలా అన్నారు అని అడిగినప్పుడు తెలంగాణ యువత, బలిదానాలు చేసిన యువత, గాయపడ్డ యువత, అలాంటి తెలంగాణను పూర్తి స్థాయిలో అభివృద్ధి చూడలేకపోతున్నామన్న బాధ ఆయనకు చివరి వరకు ఉంది. పోరాటాలు, బలిదానాలతో తెలంగాణ సాధించుకున్న యువతకు అండగా నిలబడు తమ్ముడా అని శ్రీ గద్దర్ గారు అడిగినప్పుడు కచ్చితంగా తెలంగాణ యువతకు అన్ని విధాలా అండగా ఉంటానని మాటిచ్చాను. దాన్ని ఎప్పటికీ తప్పను. ఇక్కడి యువత భవిష్యత్తు, వారి భద్రత నాకు ముఖ్యం. శ్రీ మంద కృష్ణ మాదిగ గారి పోరాటానికి ప్రధానమంత్రి శ్రీ మోదీ గారు అండగా నిలిచారు. సమాజంలో అధికంగా ఉన్న వెనకబడిన వర్గాలు, అణగారిన వర్గాలకు అధికారం అందాలి. అందరికీ సమానమైన రాజ్యాధికార ఫలాలు దక్కాలి. అప్పుడే నిజమైన స్వతంత్రం వచ్చినట్టు భావిస్తాను. 2009 ఎన్నికల్లో తెలంగాణలో సైతం మనకు 18 శాతం వరకు ఓటింగ్ వచ్చింది. అలాంటి బలం మనకు ఇంకా తెలంగాణలో ఉంది. కూకట్ పల్లి నియోజకవర్గం గెలుపు, ఆంధ్రప్రదేశ్ లోని 25 పార్లమెంటు సీట్లలోనూ ప్రభావితం చేస్తుంది. సభకు వచ్చిన టీడీపీ మద్దతుదారులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు. బీసీల నుంచి ముఖ్యమంత్రిని చూడాలని మోడీ గారి నోటి వెంట రావడం గొప్ప మార్పునకు సూచకం. తెలంగాణను బీసీలు ఏలాలి. దేశ సమగ్రత, భవిష్యత్తు కోరుకునేవాడిని. దేశానికి రెండో రాజధాని లాంటి హైదరాబాద్ లో బీజేపీ పూర్తి స్థాయిలో విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. హైదరాబాద్ ఎల్లప్పుడూ భద్రంగా ఉండాలన్నదే నా ఆకాంక్ష. ఏ సమస్య వచ్చినా మీరు పిలిస్తే వస్తాను. కలసి పోరాడుదాం. తెలంగాణలో ఆంధ్ర ప్రదేశ్ కు చెందిన 26 కులాలను బీసీ జాబితా నుంచి తొలగించారని నాకు ఎన్నో విజ్ఞాపనలు వచ్చాయి. దీనిపై గతంలోనూ తెలంగాణ ప్రభుత్వానికి నివేదించాం. వారి నుంచి సరైన స్పందన లేదు. తెలంగాణకు బీసీ ముఖ్యమంత్రి అయిన వెంటనే దీనిపై ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారిని, హోంమంత్రి శ్రీ అమిత్ షా గారిని, శ్రీ నడ్డా గారిని కలసి చర్చించి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తాను. మూడు దశాబ్దాల్లో దేశం మొత్తం ఎంతో క్రమశిక్షణగా విస్తరించిన బీజేపీ మార్గదర్శకంలో జనసేన పార్టీ కూడా అంతే క్రమశిక్షణగా పార్టీ నిర్మాణం చేసుకోవాలని, కార్యకర్తలు ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని కోరుతున్నాను. కూకట్ పల్లి నియోజకవర్గం నుంచి బరిలో ఉన్న జనసేన పార్టీ అభ్యర్థి శ్రీ ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ గారిని అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నాను" అన్నారు.



### * బీఆర్ఎస్, కాంగ్రెస్ దొందూ దొందే: శ్రీ జె.పి.నడ్డా

బీజేపీ జాతీయ అధ్యక్షులు శ్రీ జె.పి.నడ్డా గారు మాట్లాడుతూ "తెలంగాణలో పోటీలో ఉన్న బీ ఆర్ ఎస్, కాంగ్రెస్ పార్టీలు దొందూ దొందే. తోడు దొంగలు. దీనిని తెలంగాణ ప్రజలు అర్థం చేసుకోవాలి. కాంగ్రెస్ అంటే కరప్షన్, కొలాబిరేషన్. బీ ఆర్ ఎస్ పార్టీ కుటుంబానికి మేలు చేసుకోవడం తప్ప తెలంగాణకు చేసింది ఏమీ లేదు. బీజేపీ నాయకత్వంలో భారత దేశంలోని అన్ని వర్గాల సంక్షేమానికి తగు ప్రాధాన్యత ఇచ్చాము. భారతదేశ అంతర్గత భద్రత పూర్తి స్థాయిలో మెరుగయ్యింది. శ్రీ నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో భారత దేశం కొత్త ఉత్సాహంతో పరుగులు తీస్తోంది. ఇదే ఉత్సాహం తెలంగాణలో కూడా ఉండాలనేది బీజేపీ ఆకాంక్ష. సమాజంలో అధికంగా ఉన్న వర్గాలకు అధికారం దక్కాలి. వారికి తగిన న్యాయం జరగాలి. బీజేపీ – జనసేన ఉమ్మడి అభ్యర్థులను గెలిపిస్తే కచ్చితంగా తెలంగాణ బంగారు మయం అవుతుంది. కాంగ్రెస్ చేసే వాగ్దానాలు ఏవీ నిలిచేవి కావు. బీ ఆర్ ఎస్ గెలిచినా, కాంగ్రెస్ గెలిచినా ఉమ్మడిగా తెలంగాణను దోచుకుంటారు. బీజేపీ నాయకత్వంలో తెలంగాణ సుస్థిర అభివృద్ధి సాధ్యం. బీజేపీ, జనసేన పార్టీల కార్యకర్తలు సమన్వయంతో అఖండ విజయం దశగా పయనించాలి అని అన్నారు. బహిరంగ సభలో జనసేన కూకట్ పల్లి అభ్యర్థి శ్రీ ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్, జనసేన పార్టీ ఉపాధ్యక్షులు శ్రీ బి. మహేందర్ రెడ్డి, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు శ్రీ రాధారం రాజలింగం, తెలంగాణ ప్రచార కార్యదర్శి శ్రీ సాగర్, ఎమ్మార్పీఎస్ అధినేత శ్రీ మంద కృష్ణ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

తెలంగాణ ఎన్నికల ప్రత్యేకం

సోమవారం, 27 నవంబర్ 2023



## ముమ్మారెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న యశస్వి

శతఘ్ని న్యూస్: తెలంగాణ, కూకట్పల్లి: కూకట్‌పల్లి బిజెపి, జనసేన పార్టీ ఉమ్మడి అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ ను ఆదివారం యశస్వి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం ప్రచార కార్యక్రమాల నిర్వహణ తెలుసుకుంటూ “కే పి హెచ్ బి కమ్యూనిటీ హాల్ లో జరిగిన సభలో ఆమె పాల్గొన్నారు. సభా కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ జనసేన పార్టీ ఆశయాలను సిద్ధాంతాలను వివరించడం జరిగింది. కూకట్‌పల్లి యావత్ ప్రజానీకానికి, ముఖ్యంగా ఇక్కడ స్థిరపడ్డ ఉత్తరాంధ్ర ప్రజానీకానికి మన బిజెపి జనసేన ఉమ్మడి అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ గారిని అఖండ మెజార్టీతో గెలిపించవలసిందిగా కోరారు.

## ముమ్మారెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారంలో రాజేశ్వరరావు బొంతు



శతఘ్ని న్యూస్: తెలంగాణ, కూకట్పల్లి: హైదరాబాద్ లో కుకట్ పల్లి స్వాన్ లేక్ కాలనీలో కుకట్ పల్లి జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ ఎన్నికల ప్రచారం సభలో రాజోలు నియోజకవర్గం జనసేన నాయకులు రాజేశ్వరరావు బొంతు పాల్గొన్నారు.

## ముమ్మారెడ్డికి శెట్టిబలిజల మద్దతు కోరిన పితాని బాలకృష్ణ



శతఘ్ని న్యూస్: తెలంగాణ కూకట్పల్లి: బోరాబండలో జరిగిన శెట్టిబలిజ వనసమారాధనలో కుటుంబసమేతంగా విచ్చేసిన శెట్టిబలిజ సోదరులందరిని కలిసి కూకట్పల్లి నియోజకవర్గ జనసేన బీజేపీ పార్టీల ఉమ్మడి అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ గారిని గెలిపించవలసిందిగా కోరిన జనసేన పార్టీ పిఎసి సభ్యులు మరియు ముమ్మిడివరం నియోజకవర్గ ఇంచార్జ్ పితాని బాలకృష్ణ.



శతఘ్ని న్యూస్: తెలంగాణ, కూకట్ పల్లి నియోజకవర్గం: రాష్ట్ర జనసేనపార్టీ ఆదేశాలమేరకు రాష్ట్ర జనసేన పార్టీ పిఎసి సభ్యులు మరియు ముమ్మిడివరం నియోజకవర్గ ఇంచార్జ్ పితాని బాలకృష్ణ కూకట్ పల్లి నియోజకవర్గంలో జనసేన బీజేపీ పార్టీల ఉమ్మడి అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ కు మద్దతుగా ఎలక్షన్ కాంపెయినింగ్ కు వెళ్లి కూకట్ పల్లి శెట్టిబలిజ కులపెద్దలను, శెట్టిబలిజ సంఘాలను, శెట్టిబలిజ సోదరులను కలిసి జనసేనపార్టీకి మద్దతు తెలుపవలసిందిగా కోరారు.

## భవిష్యత్తు కోసమే బిజెపికి ఓటు వేయండి: జేరిపోతుల సనత్ కుమార్




శతఘ్ని న్యూస్: తెలంగాణ, భూపాలపల్లి: భూపాలపల్లి బీజేపీ అభ్యర్థి చందు పట్ల కీర్తి రెడ్డికి పూర్తి మద్దతు ప్రకటించిన జనసేన జిల్లా నాయకులు జేరిపోతుల సనత్ కుమార్.. జయశంకర్ భూపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా కీర్తి రెడ్డిని గెలిపించాలని రేగొండ మండల కేంద్రంలో విస్తృతంగా పర్యటించి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గణపురం మండలం నాయకులు పైడిమల్ల రాజు, శాయంపేట మండలం రాజోజు సాయి కుమార్, మరియు చందన్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మారెడ్డికి మద్దతునివ్వండి: రాజేశ్వరరావు బొంతు

శతఘ్ని న్యూస్: తెలంగాణ, హైదరాబాద్ లో కుకట్ పల్లి నియోజకవర్గంలో ఉన్న రాజోలు నియోజకవర్గం జనసేన నాయకులు, జనసైనికులతో సమావేశమైన రాజోలు జనసేన నాయకులు రాజేశ్వరరావు బొంతు. వారి కష్టసుఖాలు అడిగి తెలుసుకుని కుకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ ని విజయం చెందేలా మీరు కృషి చేయాలని కోరారు.







# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 27 నవంబర్ 2023

తెలంగాణ ఎన్నికల ప్రత్యేకం

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 27 నవంబర్ 2023





# నమూనా బ్యాలెట్ (మిషన్)

## పోలింగ్ తేది : 30 నవంబర్ 2023

| | | |
|---|---|---|
| 1 | | |
| 2 | | |
| 3 | | |
| 4 | | |
| 5 | | |
| 6 | | |
| 7 | | |
| 8 | | |
| 9 | నేమూరి శంకర్ గౌడ్   | |
| 10 | | |
| 11 | | |
| 12 | | |
| 13 | | |
| 14 | | |
| 15 | | |



## గాజు గ్లాసు గుర్తుకే మన ఓటు

తాండూర్ నియోజకవర్గ శాసనసభ ఎన్నికల్లో

## శ్రీ నేమూరి శంకర్ గౌడ్ గారికి

మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించగలరు

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 27 నవంబర్ 2023